
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 291 | గురువారం 18-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## ప్రైవేటు పాఠశాలలా? కిరాణా షాపులా?

# నిగ్గు తేల్చాల్సిందే

### విద్యాశాఖను డిమాండ్ చేసినపాదిల వెంకట్





**హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్ /జూన్ 17**

రాష్ట్రంలో అన్ని ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు యూనిఫామ్స్ అన్ని విద్యార్థికి సరిపడా వస్తువులు అమ్మటం పట్ల ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థుల తల్లిదండ్రుల ఐక్యవేక వ్యవస్థపక అధ్యక్షులు పొదిల వెంకట్ తీవ్రంగా ఖండించారు. అవి విద్యను నేర్పే పాఠశాలల సరుకులు అమ్ముకునే కిరాణా షాపులా తేల్చాల్సింది గా ఆయన విద్యాశాఖను డిమాండ్ చేశారు. సిగ్గు ఎగ్గు లేకుండా ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఈ దుకాణాలు తెరవడం ఎంతవరకు సమంజసమో విద్యాశాఖ అధికారులు ఆలోచించాలని ఆయన సూచించారు "ప్రైవేటు పాఠశాలల పుస్తకాలు, యూనిఫార్మ్ విక్రయాలపై తనిఖీలు చేపట్టాలని ఆయన విద్యాశాఖను డిమాండ్ చేశారు. పాఠశాలల పేరుతోనే పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు ఇతర విద్యా సామగ్రిని పాఠశాల పేరుతోనే విక్రయిస్తూ, తల్లిదండ్రులను అక్కడే కొనుగోలు చేయాలని బలవంతం చేయడం ఎంతవరకు సెలవు అని ఆయన ప్రశ్నించారు మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న పాఠశాలల ఆటలు కట్టించాలని ఆయన అన్నారు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి, పాఠశాల పేరుతోనే పుస్తకాల విక్రయం నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధం విద్యార్థుల భవిష్యత్తును అడ్డుపెట్టుకుని తల్లిదండ్రులను దోచుకోవడం అత్యంత ఖండనీయమైన విషయమని ఆయన అభివర్ణించాడు

ఇలాంటి పాఠశాలలపై డిఈవోలు ఎంఈవోలు ఆకస్మిక తనిఖీలు చేసి ఆ పాఠశాలను లైసెన్స్ రద్దు చేసే విధంగా కట్టడి చేయాలని ఆయన అన్నారు. సంబంధిత పాఠశాలపై వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పాఠశాల పేరుతో పుస్తకాల విక్రయం జరుగుతున్న విషయంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే గుర్తింపు రద్దు సహా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వెంకట్ కోరారు.

## మట్టిలో మాణిక్యాలను

# వెలికితీస్తాం

### ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- పభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు
- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- కుల వ్యవస్థ నిర్మూలనకే 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు'
- గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించింది
- 2034 ఒలింపిక్సే లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- మెస్సి డ్రగ్స్ ముఠా లీడర్ కాదు.. గొప్ప క్రీడాకారుడు
- విద్యార్థుల కిట్ల టెండర్లపై ఆరోపణలు అర్థరహితం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి




రంగారెడ్డి,

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్,

-మిగతా 2 లో

విద్య అనేది ఖర్చు కాదు.. జీవిత మార్పునకు పెట్టుబడి






# హర్మ్యూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణే మాకు ముఖ్యం: ప్రధాని మోదీ
- హార్మ్యజ్ ఆంక్షల తొలగింపు ప్రపంచానికి అత్యంత అవసరం
- జీ7 సదస్సులో ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ
- పశ్చిమాసియాలో శాంతికి ట్రంప్ చేసిన కృషిపై మోదీ ప్రశంసలు
- భారత్, అమెరికాల మధ్య త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం
- మోదీ నాకు అత్యంత ఆప్తమిత్రుడు, చాలా గట్టి మనిషి: ట్రంప్
- అమెరికాలో భారత్ భారీ పెట్టుబడులు: సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్

2

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రస్తావించిన మోదీ, ప్రపంచ సముద్రాల్లో సేవలందిస్తున్న భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశాలపై ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## రైతు సంక్షేమమే తమ

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి.. రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,**


రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు.నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్ల

-మిగతా 2 లో

## ఆరుట్ల స్కూల్ గదుల నుంచే

# తెలంగాణ పునఃనిర్మాణం

### దేశ విద్యారంగానికి దిక్సూచిగా నిలిచేలా ఆరుట్ల టీపీఎస్... ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగించిన ఎమ్మెల్యే...



**ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 17**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడి పాలన, చేసిన విధ్వంసాన్ని ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని.... ఎన్ని ఏడ్పులు ఏడ్చినా ఆ పార్టీకి భవిష్యత్తులేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు 'థ్యాంక్యూ సీఎం రేవంత్ సర్' అనే ప్లకార్డులు, నినాదాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలకటం ఆకట్టుకుంది. తమ స్కూల్ కు వచ్చిన విశిష్ఠ అతిధితో పిల్లలు, అక్కడి సిబ్బంది కరచాలనం చేస్తూ, ఫోటోలు దిగుతూ సంబరపడ్డారు. పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చారు. సీఎం రేవంత్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వేదికపైకి వచ్చే క్రమంలో, అలాగే నేతల ప్రసంగం సమయంలో జనం కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. కలల ప్రాజెక్టును ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తొలుత పూర్తిచేయించి, ప్రారంభోత్సవం చేస్తున్నందుకు గానూ ఈ ప్రాంత ప్రజలంతా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముందన్నారు. విద్యారంగంలో దేశానికి దిక్సూచిగా ఆరుట్ల స్కూల్ నిలుస్తుందని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులతో రాష్ట్రం అనేక సమస్యల్లో కూరుకుపోయిందని మల్ రెడ్డి వివరించారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు మాటలతో బెదిరించాలని చూస్తే భయపడే వారు లేరని హెచ్చరించారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తూ తమ ప్రభుత్వం తెలంగాణ వికాసం దిశగా కృషి చేస్తోందని చెప్పారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగబోదని... తనను నమ్మిన నియోజకవర్గ ప్రజల కోసమే పనిచేస్తానని చెప్పారు.



## టెలిగ్రామ్ యాప్ నిషేధం..

# బుర్రతక్కువ పని!

- కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్
- పేపర్ లీకులను నిరోధించడంలో ప్రభుత్వం విఫలం
- దొంగలను వదిలేసి, బాధితుల తలుపులకు తాళం వేస్తారా?
- లక్షలాది విద్యార్థుల నోట్స్, టెస్ట్ సిరీస్‌లకు ఆటంకం
- రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?: కేజ్రీవాల్ ప్రశ్న
- కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టుకు టెలిగ్రామ్

2



## సైబర్ నేరస్థులు

# పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

2



## బంగ్లాదేశ్‌లో భారీ రాముడి

# విగ్రహం ఏర్పాటు..

- ఇస్లామిక్ సంస్థల హెచ్చరికలతో నిలిచిన నిర్మాణం
- రూ.15 కోట్లతో 81 అడుగుల భారీ విగ్రహ ప్రాజెక్ట్
- నిర్మాణం పూర్తి చేయాలని హిందూ సంఘాల డిమాండ్
- ప్రధాని తారిఖ్ రెహమాన్ వైఖరిపై తీవ్ర నిరసనలు

2

## టెలిగ్రామ్ యాప్ నిషేధం.. బుర్రతక్కువ పని!

**-కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్**
**-పేపర్ లీకులను నిరోధించడంలో ప్రభుత్వం విఫలం**
**-దొంగలను వదిలేసి, బాధితుల తలుపులకు తాళం వేస్తారా?**
**-లక్షలాది విద్యార్థుల నోట్స్, టెస్ట్ సిరీస్‌లకు ఆటంకం**
**-రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?: కేజ్రీవాల్ ప్రశ్న**
**-కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టుకు టెలిగ్రామ్**



న్యూఢిల్లీ

నీట్–యూజీ రీ–ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగించుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

**ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు**
**అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్**
**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,

సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. సందర్భంగా కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశంలో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది.రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచ్ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆయా పంటలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.

## ఇస్లాం సంస్థల హెచ్చరికలతో నిలిచిపోయిన నిర్మాణం



న్యూఢిల్లీ,

బంగ్లాదేశ్‌లో ఏర్పాటు కానున్న రాముడి విగ్రహం అక్కడ ఉద్రిక్తతలకు దారితీస్తోంది. దాదాపు 80 శాతం పూర్తైన విగ్రహ నిర్మాణం ప్రభుత్వ నిషేధం కారణంగా కొంతకాలంగా నిలిచిపోయింది. విగ్రహ ఏర్పాటును బంగ్లాలోని అతివాద ముస్లిం సంఘాలు వ్యతిరేకిస్తుండటమే ఇందుకు కారణం. బంగ్లాదేశ్‌లోని ఉత్తర గైబంధ జిల్లాలోని పలాష్బరి దేవాలయ సమీపంలో 81 అడుగుల రాముడి విగ్రహాన్ని అక్కడి హిందువులు ఏర్పాటు చేస్తున్నారు. రాముడి విగ్రహంతోపాటు 50 అడుగుల కృష్ణుడి విగ్రహం, 30 అడుగుల శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 220 మిలియన్ టాకాలు (రూ.15.కోట్లు) ఖర్చు కానుంది. ఇందులో రాముడి విగ్రహం నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తైంది. ఈ విగ్రహం ఆవిష్కరిస్తే.. బంగ్లాదేశ్‌లోనే అతిపెద్ద రాముడి విగ్రహం అవుతుంది. అయితే, ఈ విగ్రహ ఏర్పాటును బంగ్లాలోని రాడికల్ ముస్లిం సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ విగ్రహాన్ని తొలగించాలని అక్కడి మతపెద్దలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. కొందరు విగ్రహాన్ని అపవిత్రం చేసే పనులు చేశారు. దీంతో స్థానిక ప్రభుత్వం ఈ విగ్రహ ఏర్పాటును నిషేధించింది. అయితే, ఇలా విగ్రహ నిర్మాణాన్ని ఆపడాన్ని బంగ్లాదేశ్‌లోని హిందూ సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. దీన్ని నిరసిస్తూ హిందూ సంఘాలు ఇటీవల ఆందోళన చేశాయి. ఢాకా యూనివర్సిటీలో ఇటీవల హిందూ విద్యార్థులు నిరసన చేపట్టారు. రాముడి విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

మొదటి తరువాయి

కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# హార్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

**-హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు ఉండరాదు!**
**-భారత నావికుల రక్షణే మాకు ముఖ్యం: ప్రధాని మోదీ**
**-హోర్ముజ్ ఆంక్షల తొలగింపు ప్రపంచానికి అత్యంత అవసరం-**
**- జీ7 సదస్సులో ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ**
**-పశ్చిమాసియాలో శాంతికి ట్రంప్ చేసిన కృషిపై మోదీ ప్రశంసలు**
**- భారత్, అమెరికాల మధ్య త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం**
**- మోదీ నాకు అత్యంత ఆప్తమిత్రుడు, చాలా గట్టి మనిషి: ట్రంప్**
**- అమెరికాలో భారత్ భారీ పెట్టుబడులు: సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్**




ప్యారిస్

హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోడీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హార్మూజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా–భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోడీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

మొదటి తరువాయి

లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ కిట్లు అందించేందుకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించినప్పటికీ.. కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉన్నత విద్యావంతులు కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా

# చందర్ విజయం

**-10 ఓట్ల మెజారిటీతో గెలుపు**
**-- ప్రధాన కార్యదర్శిగా ఎండి సలాముద్దీన్ ఎన్నిక**




**మందమర్రి, జూన్ 17: (సామాజిక తెలంగాణ):**

మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం ఉత్కంఠభరితంగా జరిగాయి. అధ్యక్ష పదవికి జి.చందర్,తేళ్ల విజయ్ కుమార్,ఎండి అక్బర్ పోటీ చేయగా,క్లబ్ సభ్యులు రహస్య బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.మొత్తం 38 ఓట్లు పోలవగా, జి. చందర్‌కు 23 ఓట్లు,తేళ్ల విజయ్ కుమార్‌కు 13 ఓట్లు, ఎండి అక్బర్‌కు 2 ఓట్లు లభించాయి. దీంతో జి. చందర్ తన సమీప ప్రత్యర్థి విజయ్ కుమార్‌పై 10 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు.ఇతర పదవులకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎండి సలాముద్దీన్, కోశాధికారిగా సకినాల శంకర్ ఎన్నికయ్యారు. ఎన్నికలను అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు.అనంతరం అడ్‌హాక్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు బావండ్లపెల్లి శ్రీనివాస్, బొడ్డు మల్లేష్,రెహమత్ ఖాన్,ఎండి హుస్సేన్, చెట్టుపల్లి విజయ్ తదితరులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన చందర్ మాట్లాడుతూ, ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన అడ్‌హాక్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేస్తుందని, జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం నూతన కమిటీ సభ్యులను మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంజీవ్,కడారి శ్రీధర్, అడ్‌హాక్ కమిటీ సభ్యులు,వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే అడ్‌హాక్ కమిటీ సభ్యులను నూతన కమిటీ తరఫున సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణ, కన్సల్టింగ్ భాగస్వామిగా ఎంపానెల్ పొందిన ఎంఎస్ఎం యూనిఫై

**బషీర్ బాగ్, జూన్ 17 (సామాజిక తెలంగాణ) :**
భారతదేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి, వర్క్‌ఫోర్స్ శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడానికి ఆప్టికో లిమిటెడ్ ద్వారా ఎంఎస్ఎం యూనిఫై ఎంపానెల్ చేశారని పేర్కొంది. ప్రభుత్వం నిర్దేశించిన వర్క్‌ఫోర్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం ఎంఎస్ఎం యూనిఫై విద్యా మౌలిక సదుపాయాలను వినియోగంలోకి తీసుకువస్తూ, శిక్షణ, కన్సల్టింగ్ భాగస్వామిగా రెండేళ్లపాటు ఎంపానెల్‌మెంట్ పొందిందనీ వెల్లడించింది. ఎంఎస్ఎం గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అంతర్జాతీయ విద్య, వర్క్‌ఫోర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ఎంఎస్ఎం యూనిఫై ను, ఆప్టికో లిమిటెడ్ అధికారికంగా శిక్షణా ప్రదాత కన్సల్టింగ్ సంస్థ గా ఎంపానెల్ చేసింది. 2026 మే 20న అమలులోకి వచ్చిన ఈ ఎంపానెల్‌మెంట్ ఒప్పందం రెండేళ్లపాటు చెల్లుబాటులో ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా ఆప్టికో భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య వృద్ధి వృత్తిపరమైన శిక్షణ విద్యా కన్సల్టెన్సీ రంగాల్లో వివిధ బాధ్యతలను నిర్వహించేందుకు ఎంఎస్ఎం గ్లోబల్ ఎడ్యుకేషన్‌కు అధికారం లభించిందనీ పేర్కొంది.

## అమెరికా నాసా కాంటెస్ట్ లో సత్తా చాటిన ఎన్.టి.పి.సి, శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థి



**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
అమెరికాలో జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాన్ఫరెన్స్ లో శ్రీ చైతన్య హై స్కూల్ ఎన్.టి.పి.సి, రామగుండం ఆరవ తరగతి విద్యార్థి, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మల్లెల నాగిరెడ్డి ఌ మల్లెల శివపార్వతి (హోటల్ శుభం రేజెన్సీ చైర్పర్సన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్) గారి కుమారుడు "మల్లెల సాయి శభరిష్ రెడ్డి" పాల్గొని తన యొక్క స్పేస్ ప్రాజెక్టుని అమెరికా స్పేస్ శాస్త్రవేత్తలకు వివరించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క సైన్స్ సృజనాత్మకతను వివరించడానికి శ్రీ చైతన్య స్కూల్ నిర్వహించే నాసా ప్రోగ్రాం చాలా అనువైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ రమేష్, నాన ఇంచార్జ్ రమేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని మల్లెల సాయి శభరిష్ రెడ్డి ని అభినందించారు.

## 21న విద్యార్థులకు హరి ఉడాన్ 2026 స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్



**బషీర్ బాగ్, జూన్ 17 (సామాజిక తెలంగాణ) :**
ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులను గౌరవించేందుకు హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈనెల 21 న నిర్వహించనున్న "హరి ఉడాన్ 2026 -- స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఎం. నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జూన్ 21న హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో 95 శాతం, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ మరియు మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ సెషన్స్, హయ్యర్ ఎడ్యుకేషన్ అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై నిపుణుల సెషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, అగ్రికల్చర్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాల్లో అవకాశాలపై ఎక్స్‌పర్ట్ టాక్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డా. నర్సిరెడ్డి మాట్లాడుతూ, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ నాయకులను, పరిశోధకులను, ఆవిష్కర్తలను తీర్చిదిద్దడమే హరి ఉడాన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. మిగతా వివరాల కోసం 9491026262, 9492092926 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# నారింజ బ్యారేజ్ ను సందర్శించిన చీఫ్ ఇంజనీర్

**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి.జూన్ 17:**
ఇరిగేషన్ శాఖ సంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ విద్యావతి బుధవారం నాడు జహీరాబాద్ మండలం కొత్తూరు గ్రామంలోని నారింజ బ్యారేజ్ కం రెగ్యులేటర్ ను సందర్శించారు. నారింజ నీటి సామర్థ్యం, గేట్స్ పరిస్థితి, ఆయకట్టు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఏడు గేట్స్ లలో కేవలం రెండు మాత్రమే ఆపరేషన్ లో ఉన్నట్లు స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ తెలిపారు. నారింజ దిగువ భాగంలో ప్రతి రెండున్నర కిలోమీటర్ ల నిడివిలో నాలుగు చెక్ డ్యాం లను ప్రతిపాదించినట్లు వివరించారు. బూచినెల్లి, బుర్దిపాడ్, సత్వార్, చిరాగపల్లి గ్రామాల శివారులలో సర్ ప్లస్ కెనాల్ మీదుగా ఈ చెక్ డ్యాం నిర్మాణాలు చేపట్టడానికి ఎస్టిమేట్ లు ఉన్నతధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు. 3000 ఎకరాల ఆయకట్టు కోసం ఈ నారింజ ప్రాజెక్ట్ ను డిజైన్ చేశారని, అయితే రైతులందరు చెరకు పంట వైపే మొగ్గు చూపుతుండడంతో రైతులందరూ బోరెవెల్ పైనే ఆధారపడి ఉన్నారని వివరించారు. గత ఆరు సంవత్సరాలుగా నారింజ బారేజ్ లో నీరు నిలువ ఉండడం మూలంగా జహీరాబాద్ పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాలు నిలకడగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం మూడవ గేట్ పరిస్థితి అధ్వానంగా ఉందని వెంటనే మరమ్మతులు చేయించాలని సి ఇ ఆదేశించారు. టెండర్ ప్రక్రియ ముగియంగానే కొత్త గేట్స్, రోప్స్, మోటార్ లను బిగించి యుద్ధప్రాతిపదికన పనులు జరిపించాలన్నారు.





నారింజ బారేజ్ కు సంబంధించి పూర్తి వివరాలతో తనను కలిస్తే సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రాజెక్ట్ ను సందర్శించిన వారిలో జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్కల్, రాయికోడ్ ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ లు శుక్లజా కళ్యాణం, సుజాత, జనార్దన్ రావు, వెంకటేశ్వర్లు, ఏ ఇ ఇ లు స్టాలిన్, పాండు, వెంకన్న, చందన, సూర్యకాంత్, అయూబ్, జానకిరామ్, దీపిక, అలేఖ్య, వర్క్ ఇన్స్పెక్టర్ లు రఘు, జహీర్, లష్కర్లు చోటు, పాండు, షౌకత్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు. అనంతరంసి ఇ విద్యావతి జహీరాబాద్ ఇరిగేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఏ బి, డి బి సెక్షన్ లలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి ఇ విద్యావతిని ఘనంగా సన్మానించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఇబ్రహింపట్నం మండలంలో భూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు, భూత్ స్థాయి ప్రతినిధులకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. 01 జూలై 2025ను అర్హత తేదీగా నిర్ణయించి చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కార్యక్రమ షెడ్యూల్, దరఖాస్తు పత్రాలు 6, 7, 8లను నింపే విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి తిరిగి దరఖాస్తు పత్రాల పంపిణీతో పాటు నింపిన దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు,



అవసరమైన సవరణలు, తొలగింపులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు, నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వెన్న వినోద్, తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్, నాయబ్ తహసీల్దార్ కె. ప్రసాద్, కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయ సీనియర్ సహాయకుడు వినోద్, రెవెన్యూ పరిశీలకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ

**(మన ప్రగతి న్యూస్/ఎల్లారెడ్డిపేట)జూన్-17**
ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్య అందిస్తుందనీ,యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి తెలిపారు.జూన్ 17న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో ఈసారి 64శాతం ఉత్తీర్ణత సాధించామని విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఒ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ, ఎస్టీ,బి.సి,ఈ.బి .సి,మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ ,విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ,జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా జె.ఇ.ఇ మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ ,హాజరుకై ముఖ గుర్తింపు ఎఫ్.ఆర్.ఎస్ ఉంటుందనీ,ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులుగా తయారవుతారనీ, సర్టిఫికెట్స్ ఉద్యోగాల్లో ఉపపయోగపడుతాయనీ,



సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా మెడిటేషన్,టెలీమానస్,ఆంటీ డ్రగ్,ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ ,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ ,లైబ్రరీ ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి,చెరుకు భూమక్క,బుట్ట కవిత,నీరటి విష్ణు ప్రసాద్,జ్యాతోతు శ్రీనివాస్,గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్, కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో,వ్యాన్‌ల వారు రవాణా శాఖ అనుమతి తీసుకోవాలి

**-ఎంవిఐ రాహుల్ కుమార్..**




**ఆర్మూర్,జూన్ 17 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటివరకు 226 స్కూల్ బస్సుల ఫిట్ నెస్ ను తనిఖీ చేసినట్టు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) రాహుల్ కుమార్ చెప్పారు.ఆర్మూర్ లోని మోటార్ వెహికల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు.స్కూల్ బస్సులలో పాఠశాల యాజమాన్యాలు నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందన్నారు.స్కూల్ బస్సులలో ఎమర్జెన్సీ జాలి, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స బాక్స్,సైడ్ కిటికీలు,గ్రిల్స్ ఉండాలన్నారు. స్కూల్ బస్ కు లైట్లు సక్రమంగా ఉండాలని, స్టీరింగ్, బ్రేక్స్, హ్యాండ్ బ్రేక్స్,టైర్లు, మిర్రర్స్, విద్యార్థులు ఎక్కడానికి సైడ్ గ్రిల్స్,మెట్లు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.బస్సు లోపల బ్యాగ్స్ పెట్టుకోవడానికి రాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.15 సంవత్సరాలు దాటిన తర్వాత స్కూల్ బస్సులు అర్హత కోల్పోతాయన్నారు. డ్రైవర్లకు ఐదేళ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలని,60 సంవత్సరాల వయసు వరకు డ్రైవింగ్ చేయవచ్చన్నారు. 60 ఏళ్లు దాటిన వారు స్కూల్ బస్సులలో డ్రైవర్ గా పనిచేయడానికి అర్హులు కారన్నారు .ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్లకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించి ఫిట్ నెస్ సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉంటుందన్నారు .ఆటోలలో 6 మంది విద్యార్థులను మాత్రమే ఎక్కించుకొని పాఠశాలలకు తీసుకెళ్లాలని నిబంధనలు ఉన్నాయని వివరించారు.ఆటోలలో ఓవర్ లోడ్ తో వెళ్లిన, ధ్రువపత్రాలు సక్రమంగా లేకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఇకనుంచి ఆటోలు,వ్యాన్ లలో విద్యార్థులను తరలించే డ్రైవర్లు తప్పనిసరిగా ఎంవీఐ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓవర్ లోడ్ తో నల్ల మట్టిని తరలిస్తున్న ఆరు టిప్పర్లను పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు.

# జీతాలు రాక ఇబ్బంది పడుతున్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

**- ప్రభుత్వం నిధులు విడుదలలో జప్యం రెండు నెలలు కావస్తున్న 108సిబ్బందికి వేతనాలు కరువు**

**-ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి - 108ఉద్యోగులు**




**మక్తల్ 17 జూన్ (సామాజిక తెలంగాణ)** నారాయణపేట జిల్లా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో ఆపదలో ప్రతి ఒక్కరికి మొదట గుర్తొచ్చే108 వాహనం అలాంటి వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకే ఆపద కాలం వచ్చింది కాల్ చేసిన 15 నిమిషాల లోపల సంఘటన స్థలానికి చేరుకొని ఎంతోమందికి వైద్య సహాయాన్ని అందిస్తూ ఆపద్బాంధవులుగా 108 సిబ్బందికి పేరు ఉంది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్సు మొత్తం 71 ఉన్నాయి దాదాపుగా 300 మంది వరకు సిబ్బంది ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 ఉద్యోగులకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో తమ పిల్లలకు స్కూల్ ఫీజు లు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ కూడా డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని పలు ఉద్యోగు లు మానసిక క్షోభకు గురవుతున్నారు గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వలన సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం కష్టంగా ఉంది ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకపోయినా సర్వీస్ లకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్య సేవలను అందిస్తున్నారు ఇటు ప్రభుత్వం సకాలంలో 108 కు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పలు వాహనాల్లో పనిచేసే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు ఒకవేళ ఇలాగే కంటిన్యూ అవుతే సిబ్బంది మొదట నిరసనతో తమ ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం ఇకనైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నారు ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

# నగరాన్ని పరిశుభ్రంగాద ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో సిల్ట్ తొలగింపు పనులను పర్యవేక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్.**





**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)జూన్-17** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా బుధవారం 22, 33, 41 మరియు 50వ డివిజన్లలో నిర్వహిస్తున్న మురుగు కాలువల సిల్ట్ తొలగింపు పనులను మేయర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిస్థాయిలో తొలగించి,వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల శుభ్రపరిచే పనులను మరింత వేగవంతం చేయాలని,ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ పరిశుభ్రతకు సహకరించాలని మేయర్ కోరారు.నగర అభివృద్ధి, పరిశుభ్రత కోసం ప్రభుత్వం మరియు నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి,నాంపల్లి రేణుక శ్రీనివాస్,హీనా ఆఫ్రిన్,ఏపీపీ చంద్ర,కో-ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, మున్సిపల్ అధికారులు ,ప్రజాప్రతినిధులు ,నాయకులు మరియు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## తప్పుడు ఆర్టీఐ సమాచారంపై చర్యలకు రంగం సిద్ధం కమిషనర్‌ను కలిసిన మహేందర్ గౌడ్"

**-ఆర్టీఐలో అవకతవకలపై కమిషనర్‌కు ఆధారాలు సమర్పించిన మహేందర్ గౌడ్**

**, జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** రామగుండం సింగరేణి బంగ్లాస్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషనర్ దేశాల భూపాల్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టం కింద ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తూ తప్పుదోవ పట్టిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని మహేందర్ గౌడ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. హాస్టల్ భవనాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పరిశ్రమలు, పాఠశాలలు తదితర శాఖలకు సంబంధించిన సమాచారంలో చోటుచేసుకుంటున్న అవకతవకలపై ఆయన సమగ్రంగా వివరించారు. ఇప్పటి వరకు తప్పుడు సమాచారం అందించిన అధికారులకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను కమిషనర్‌కు అందజేయగా, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని దేశాల భూపాల్ హామీ ఇచ్చారు. సమర్పించిన పత్రాలపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు.

## పాఠ్యపుస్తకాలే విద్యార్థులకు నిజమైన మిత్రులు : ఎంఈఓ కనకరాజు



**దౌల్తాబాద్, జూన్ 17 (సామజిక తెలంగాణ)** దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి గజ్జెల కనకరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ కనకరాజు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి చదువుతో పాటు విలువలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. పాఠ్యపుస్తకాలే విద్యార్థులకు నిజమైన మిత్రులని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యాభ్యాసంలో ముందంజలో ఉండాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బండారు లాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బండారు రేణుక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## దీపాయంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం





**దౌల్తాబాద్, జూన్ 17 (సామజిక తెలంగాణ )** దౌల్తాబాద్ మండలంలోని దీపాయంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని చిన్నారులకు అక్షర శ్రీకారం దిద్దించారు. గ్రామ సర్పంచ్ దుర్గేష్ తల్లిదండ్రుల చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల విద్యాభ్యాసానికి అక్షరాభ్యాసం తొలి మెట్టు అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగగా, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రావణ్ కుమార్, వివో లీడర్ దేవుడు మల్లమ్మ, ఆశ వర్కర్ నారెడ్డి లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్ములు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి మాస్కూర్ శ్రీనివాస్ తండ్రి రాములు ఐదు కుర్చీలు బహుమతిగా అందజేశారు.

# దౌల్తాబాద్ మండల అభివృద్ధికి రూ.38 లక్షలు మంజూరు

**-బిజెపి మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి**



దౌల్తాబాద్, జూన్ 17 (సామజిక తెలంగాణ ) మెదక్ ఎంపీ రఘునందన్ రావు దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.38 లక్షలను మంజూరు చేసినట్లు దౌల్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి తెలిపారు.ఈ నిధుల కింద ముబారస్పూర్ గ్రామానికి రూ.8 లక్షలు, తిరుమలాపూర్‌కు రూ.5 లక్షలు, కోనాపూర్‌కు రూ.5 లక్షలు, దౌల్తాబాద్‌కు రూ.5 లక్షలు, మాందాపూర్‌కు రూ.5 లక్షలు, గోవిందాపూర్‌కు రూ.5 లక్షలు, గాజులపల్లికి రూ.5 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధులు మంజూరు చేయడం పట్ల బీజేపీ మండల పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని దేవుడి లావణ్య నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గాజులపల్లి పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం





దౌల్తాబాద్, జూన్ 17(సామజిక తెలంగాణ ) దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాలలో చేరిన ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షర శ్రీకారం దిద్దించారు.గ్రామ సర్పంచ్ పంజా స్వామి, ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చేతుల మీదుగా చిన్నారులకు కొత్త పలకలపై అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ అక్షరాభ్యాసం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలి అడుగని పేర్కొన్నారు. చిన్నారులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గత విద్యా సంవత్సరంలో గాజులపల్లి పాఠశాల విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, నర్సింలు,రజిత, జ్యోతిర్మయ్, రోజా, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తీవ్ర గాయాలు**





కొల్చారం, జూన్17( సామాజిక తెలంగాణ):- అప్పాజీపల్లి గ్రామశివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన లక్ష్మణ్ విధులు ముగించుకుని హోండా యాక్టివా స్కూటీపై మెదక్ వైపు వెళ్తుండగా, అప్పాజీపల్లి పాఠశాల సమీపంలోని మూలమలుపు వద్ద గ్రామానికి చెందిన పెద్దోళ్ల భూమయ్య తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై యూటర్న్ తీసే క్రమంలో లక్ష్మణ్ ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో లక్ష్మణ్కు తీవ్ర రక్తగాయాలు కాగా, భూమయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ సాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికితరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా గాయత్రీ యజ్ఞం



ఆర్మూర్,జూన్ 17 (సామాజిక తెలంగాణ): ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం గాయత్రీ యజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, మంచి సంస్కారాలు,ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రారంభమై,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని గాయత్రీ మంత్ర జపంతో యజ్ఞంలో పాల్గొన్నారు.యజ్ఞం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత,సత్ప్రవర్తన అలవడతాయని,భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాయత్రీ మంత్రం ప్రాముఖ్యత,యజ్ఞాల ఆధ్యాత్మిక,శాస్త్రీయ ప్రయోజనాల గురించి వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి రవినాథ్,పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు వంశీ కృష్ణ,సెక్రటరీ ప్రసన్న గౌడ్,ఉపాధ్యక్షులు కిరణ్, నితిన్,శ్రీనివాస్,మేనేజ్మెంట్ భాను తేజ్,అభిమన్యు ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. యజ్ఞం విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

# జీతాలు రాక ఇబ్బంది పడుతున్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

**-రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే 108 అంబులెన్సు సిబ్బందికి జీతాలు విడుదల చేయాలి**


**-అమరవాయి తిమ్మన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మల్దకల్ మండలం అధ్యక్షుడు**





జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) జూన్ 17 : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఆపదలో ప్రతి ఒక్కరికి మొదట గుర్తొచ్చే108 వాహనం అలాంటి వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకే ఆపద కాలం వచ్చింది.కాల్ చేసిన 15 నిమిషాల లోపల సంఘటన స్థలానికి చేరుకొని ఎంతోమందికి వైద్య సహాయాన్ని అందిస్తూ ఆపద్బాంధవులుగా 108 సిబ్బందికి పేరు ఉంది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్సు మొత్తం 71 ఉన్నాయి.దాదాపుగా 300 మంది వరకు సిబ్బంది ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 ఉద్యోగులకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో తమ పిల్లలకు స్కూల్ ఫీజు లు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లకు కూడా డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని పలు ఉద్యోగు లు మానసిక క్షోభకు గురవుతున్నారని ఎమ్మార్పీఎస్ మల్దకల్ మండలం అధ్యక్షుడు అమరవాయి తిమ్మన్న మాదిగ స్పందిస్తూ,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వలన 108 సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం కష్టంగా ఉంది.ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకపోయినా సర్వీస్ లకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్య సేవలను అందిస్తున్నారు.ఇటు ప్రభుత్వం సకాలంలో 108 కు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పలు వాహనాల్లో పనిచేసే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.ఒకవేళ ఇలాగే కంటిన్యూ అయితే సిబ్బంది మొదట నిరసనతో తమ ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇకనైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నారు. ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# కొత్తపల్లి సహస్ర అద్విక్ ఆఫ్ సారీ ధోతి వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



జూన్ 17 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ) బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి బాబా నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హెవీ వెయిట్ లిఫ్టర్ కొత్తపల్లి అర్జున్ గౌడ్ హేమలత గారాల పుత్రిక సహస్ర పుత్రుడు ఆద్విక్ ఆఫ్ సారి దొతిల వేడుకలు బల్కంపేట ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఎస్ ఎస్ ఆర్ వై ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు, ముందుగా కుటుంబ పెద్దలతో కలిసి తల్లిదండ్రులు ఫ్రూట్స్ స్వీట్స్ డ్రస్సులను చిన్నారులకు అందించి ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు, ఈ వేడుకలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించి ప్రత్యేక దీవెనలను అందించారు, కొత్తపల్లి కుటుంబ సభ్యుల నడుమ చిన్నారుల వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగాయి, ఈ వేడుకలలో మజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి,సనత్నగర్ డివిజన్ అధ్యక్షులు కోలను బాల్రెడ్డి, సనత్ నగర్ నియోజకవర్గ పలు పార్టీల ముఖ్య నేతలు అతిథులు ఆత్మీయులు కుటుంబ సభ్యులు వందలాదిమందిగా పాల్గొన్నారు.. కొత్తపల్లి అర్జున్ గౌడ్ వచ్చిన అతిథులకు చక్కటి విందు భోజనాలని ఏర్పాటు చేశారు

# సిఎం బ్రేక్ పాస్ట్ స్కీమ్ ని ప్రారంభించిన

**-బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్, మండల విద్యాధికారి వెంకట్**




సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్17 దోమ మండల పరిధిలోని బొంపల్లి ఉన్నత మరియు ప్రాతమిక పాఠశాలలో సిఎం బ్రేక్ పాస్ట్ స్కీమ్ ను ప్రారంభించిన సర్పంచ్ విజయపవన్ మండల విద్యాధికారి వెంకట్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. బుధవారం అల్పాహారంలో భాగంగా విద్యార్థులకు బోండా, చట్నీ, పాలని గ్రామ పెద్దలు అందించారు. అదేవిదంగా ప్రాతమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు అందిపుచుకొని, శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి నాయకులపై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

**-కవిత పార్టీ పేరుతో బురదజల్లితే ఎండగడతాం - ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి సభ్యులు పి.విజయలక్ష్మి**



జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
కవిత పార్టీ పేరున కొంతమంది ఏఐటీయుసి నాయకునిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), ఆర్జీ వన్ జి.ఎం.కమిటి సభ్యులు పి.విజయలక్ష్మి తీవ్రంగా హెచ్చరించారు. ఏదైనా విధానపరమైన విమర్శలు చేసే స్వేచ్ఛ ఎవరికైనా ఉందని, అదే సందర్భంలో వాటికి స్పందించే హక్కు కూడా ఉంటుందని ఆమె గుర్తు చేశారు. కవిత బాయి బాట పేరున ఆమె రాజకీయాలు చెప్పుకుంటే తప్పులేదు కాని, ఏఐటీయుసిపైన, ఎర్రజెండా పైన బురదజల్లితే ఎవరినైనా ఎండగడుతామని, అదే మా నాయకులు చేశారని ఆమె స్పష్టం చేశారు. దానికి కవితను సపోర్టు చేస్తూ ఒక మహిళ మా , లేకుంటే బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. కవిత తన తండ్రితో పది సంవత్సరాల పాలనలో ఏ విధంగా సింగరేణిని దోచుకున్నదో సింగరేణి కార్మికులకు తెలియనిది కాదని, సింగరేణి క్లరికల్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం ఆమె ధ్వజమెత్తారు. టీబీజీకేఎస్ యూనియన్‌కు గౌరవాధ్యక్షురాలిగా ఉండి కార్మిక హక్కులను ఏ విధంగా కాలరాసిందో మర్చిపోయి, ఇప్పుడు కార్మిక హక్కుల గురించి ఆమె మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విజయలక్ష్మి ఎద్దేవా చేశారు. ఈ విషయాలు మరచి వ్యక్తిగత దూషణలు చేస్తున్న ఆ మహిళపై మేము తిరిగి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఆ మహిళ పరువు ఏమవుతుందో, దూషించిన ఆ మహిళ, ఆమెతో తిట్టించిన దొంగ మహిళల పట్ల గౌరవం ఉంది కాబట్టి మేము ఆమె పరువు తీయకుండా వదిలివేస్తున్నామని, ఇలాంటి దూషణలు తిరిగి చేస్తే నేను కూడా వ్యక్తిగత పరువు తీయడానికి వెనుకాడబోమని .

# ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో - గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ బండారి జయరాముడు



జోగులాంబ గద్వాల జిల్లా,జూన్ 17 :
బుధవారం గద్వాల మండలం కాకులవరం గ్రామంలో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల.కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ జయరాముడు గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయరాముడు మాట్లాడుతూ. మహిళా సంఘాలకు సమావేశాలను ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సమాఖ్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించే విధంగా అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐకేపి ప్రాజెక్టు ఎపిఎమ్ దేవానందం, పంచాయతీ కార్యదర్శి రాజేష్,ఉపసర్పంచ్ ఎండి.రజాక్,గ్రామ సంఘం నాయకురాలు, సంతోషమ్మ,ఐకేపీ ప్రాజెక్టు సిసి,టి. రాంచంధర్, కొట్టం రాంచంధర్, గొల్ల సూర్య నారాయణ,పొప్పు కృష్ణ,మున్న, మల్లిఖార్జున్,వీరేష్,యిర్మీయా, అబ్రహం, మాజీ ఉపసర్పంచ్ బొందుల జయ్యన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23, 24న గుడూర్ శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**-హాజరు కానున్న**
**-హిమాలయ గురువు సంత్ పరమాంస**
**-శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ**



శివ్వంపేట/సామాజిక తెలంగాణ
శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోఅనతి కాలంలోనే నిర్మితమైన శ్రీ గురుపీఠం భక్తులతో విశేష పూజలు అందుకుంటూ, భక్తుల యొక్క కొంగు బంగారంగా వీరాజిల్లుతూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోవెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురుపీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనడంలో ఎటువంటి సందేహం లేదు శ్రీ గురుపీఠంలో శ్రీ దత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడీసాయిబాబా దేవతామూర్తుల విగ్రహ, యంత్ర ప్రతిష్ట జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 23 న మంగళవారం, 24 న బుధవారం రోజులల్లో శ్రీ గురు పీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా, వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండితులు, శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీ గురుపీఠం (ప్రథమ) మొదటి వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23 మంగళవారం నవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్వీష్వవరణం, పంచగవ్య ప్రాశన, నవగ్రహ మఖము, వాస్తు మండల ప్రతిష్ట, ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన. అదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ, వాస్తు, మండల దత్తాత్రేయ సాయిబాబా మూలమంత్ర హోమము, సర్వతో భద్ర మండల హోమాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ నెల 24 బుధవారం దశమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా, గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహా అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరకమలములతో మహా పూర్ణాహుతి, విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, ఆ తదుపరి భక్తులకు అన్నదానం, అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ 'పాదపూజ, భక్తులకు గురు సందేశం, పరమ గురువుల ఆశీస్సులు అందజేయ బడతాయని వామన శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు వామన శర్మ మారెళ్ల మోహన్ రావు పబ్బ మహేష్ గుప్తా రమణగౌడ్ శ్రీనివాస్ గౌడ్ సూర్య కుమార్ గౌడ్ బిక్షపతి యాదవ్ హనుమంతు గుప్త అర్చకులు శాస్త్రుల శ్రీహర్షశర్మ, నటరాజ శర్మ లతోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పత్రిక ప్రకటన: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ

**-హైస్కూల్ చెన్నరావుపేట ప్రధానోపాధ్యాయులు& ఎం.ఈ. ఓ. మానుపాటిపాపమ్మ**



సామాజిక తెలంగాణ:-
చెన్నారావుపేట హైస్కూల్ యందు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ గారి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం ఇస్తున్న ఉచిత సౌకర్యాలని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాలకు విద్యార్థులు ప్రతిరోజూ హాజరు కావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వేముల కిషోర్, పోలేపల్లి రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి,కౌశీర్,మంజుల మరియు ఆఫీస్ సిబ్బంది గుళ్ళపెల్లి రాజశేఖర్, సునీల్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గోపులారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు





రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 17,జూన్ ( సామాజిక తెలంగాణ ).
శంకర్పల్లి మండలం గోపులారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరభాస్యం మరియు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తంగడపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల విద్యాభ్యాసానికి అక్షరాభ్యాసం తొలి మెట్టు అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయంత్, వార్డు సభ్యులు మనిషా నవీన్, సాయికుమార్, శ్రీకాంత్, వినోద నర్సింలు, లావణ్య శేఖర్, కల్పన గొట్టయ్య, దయాకర్, గ్రామ సెక్రెటరీ అమృత శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిబాబా, టీచర్ కల్పన, అంగన్వాడీ టీచర్ తులసి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్






మక్తల్ జూన్ 17 (సామాజిక తెలంగాణ)
తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మాగనూరు మండలం అమ్మ పల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన కురువ ఆది-సురేఖ మరియు నీరటి శివకుమార్ - శంకరమ్మల నూతన గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు పేదల సంక్షేమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహులు ఉప సర్పంచ్ బలరాం గ్రామపంచాయతీ కార్యదర్శి బీ రవి కుమార్ గ్రామ పెద్దలు మైపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు శివరాం రెడ్డి అమ్మ పల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీరటి కృష్ణ,గూడెం శ్రీనివాసులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అక్షయ మహిళా పరపతి సహకార సంఘం అధ్యక్షురాలిగా అనుముల సుకన్య ఎన్నిక



సామాజిక తెలంగాణ చెన్నారావుపేట న్యూస్:-
అక్షయ మహిళా వ్యవసాయ ఉత్పత్తి దారుల పొదుపు పరపతి మరియు పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షురాలు గా ఖాదర్ పేట గ్రామానికి చెందిన అనుముల.సుకన్య ఎన్నికయ్యారు. అక్షయ మహిళా వ్యవసాయ ఉత్పత్తి దారుల పొదుపు పరపతి మరియు పరస్పర సహాయ సహకార సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశం ఈ రోజు మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షురాలు మరియు కొత్త కమిటీ ని నూతనంగా ఎన్నుకున్నారు..ఎఫ్ఈవో కార్యదర్శిగా బాధవత్ చిన్ని ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా కొత్త కమిటీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా కొత్త కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఏపీవో తిలక్ మాజీ అధ్యక్షురాలు పెంతల స్వప్న వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు గ్రామ వార్డు మెంబర్లు అరిగెలరాజేష్ వడ్డే రమేష్ కూస కర్ణాకర్ గ్రామ నాయకులు గూడ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## నూతన వదు వరులని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్



సామాజిక తెలంగాణ చెన్నారావుపేట.
నూతన వదు వరులని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. మండలంలోని జోజీపేట నారాయణ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాధవత్ హరిలాల్ కుమార్తె దివ్య -సాయి ల వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ గ్రామ సర్పంచ్ లావుడ్యా చందు ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఉప సర్పంచ్. వార్డు సభ్యులు రవి రమేష్ చందు తదితరులు పాల్గొన్నారు..

## ముగింపు దిశగా ధాన్యం కొనుగోలు

**- జిల్లా రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు**
**- 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాలలో కొనుగోలు పూర్తి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



మెదక్, జూన్ 17( సామాజిక తెలంగాణ ):-
ధాన్యం కొనుగోలు ముగింపు దిశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు.ఈరోజు వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలుమూసివేశామన్నారు. రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బ్యూటీ పార్లర్ని ప్రారంభించిన

**-సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి**





సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్17
దోమ మండల కేంద్రానికి చెందిన బాల జ్యోతి సంఘం సభ్యురాలైన ఈడిగి నవనీతకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యూటీ పార్లర్ పెట్టుకొనుటకు బ్యాంక్ రుణం మంజూరు అయ్యింది. ఈ బ్యూటీ పార్లర్ ని సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలనే ఉద్దేశ్యంతో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మాధవ రావు, ఏపిఎం శోభ రాణి, సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, వార్డు మెంబర్ చాకలి వెంకటేష్, విఓఎ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినీ యాదయ్య, శివ, గ్రామ సంఘం కార్యదర్శి లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి రూ.2.01 కోట్ల కేంద్ర నిధులు: బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి

**- ఎంపీ రఘునందన్ రావు కృషితో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వివిధ గ్రామాలకు మంజూరు.**





దౌల్తాబాద్ జూన్ 17 (సామజిక తెలంగాణ )
దుబ్బాక నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.2.01 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరులో మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు కీలక పాత్ర పోషించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ఒక్కొక్కటికి రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎంపీ రఘునందన్ రావు పనిచేస్తున్నారని, బీజేపీ ప్రజాప్రతినిధులు లేని గ్రామాలకు కూడా కేంద్ర నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంపీ లాడ్స్, ఎన్ఆర్ఈజీఎస్, సెంట్రల్ రోడ్ ఫండ్తో పాటు కేంద్రంలోని వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఎంపీ పిలుపునిస్తున్నారని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రఘునందన్ రావుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కౌకూరి యాదగిరి తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**-విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోశిస్తాయి.**
**-'బడిబాట--మనబడి మన బాధ్యత'కార్యక్రమంలో**
**-విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్.**





(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)జూన్-17
కరీంనగర్ నగరపాలక సంస్థ తీగలగుట్టపల్లి 2వ డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల "బడిబాట--మనబడి,మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బుధవారం మేయర్ కొలగాని శ్రీనివాస్ పాఠశాలను సందర్శించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న "బడిబాట--మనబడి,మన బాధ్యత" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాల్లో ముందంజలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.అలాగే గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కరుణ,శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయికుమార్ యాదవ్ ను ఘనశీ గా సత్కారించిన - మిర్యాలగూడ కళావేదిక




మిర్యాలగూడ/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 17
ఇటీవల శ్రీనివాస కల్చరల్ స్టూడియోలో "మిర్యాలగూడ కళావేదిక" ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "సినీ స్వరాభిషేకం సీజన్ - 12" కార్యక్రమానికి విశేష సహకారం అందించిన దాతలను అభినందించడం మా బాధ్యత.ఈ కార్యక్రమంలో స్పాన్సరర్లుగా వ్యవహరించిన జి. సాయికుమార్ యాదవ్ అనివార్య కారణాల వల్ల ఆదివారం జరిగిన ప్రధాన సంగీత విభావరికి హాజరుకాలేకపోయారు. వారి సహకారాన్ని గుర్తించిన 'మిర్యాలగూడ కళావేదిక' ప్రతినిధులు, నేడు వారిని ప్రత్యేకంగా తడకమళ్ళ రామ రంగారావు సత్కరించారు,ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కళావేదిక శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ రంగారావు మాట్లాడుతూ.. కళాత్మక కార్యక్రమాలకు చేయూతనిస్తున్న దాతలను అభినందించడం తమ బాధ్యతని, కళావేదిక ఎల్లప్పుడూ ఇటువంటి సాంస్కృతిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. పాల్గొన్నవారు న్యాయవాదులు: సకినాల వేలాద్రి పాల్ రెడ్డి వెంకటరమణారెడ్డి లింగంపల్లి శ్రీనివాస్, వై. చంద్రశేఖర్ రెడ్డి రాయారపు భాస్కర్ , సంతోష లక్ష్మి మరియు ఇతర న్యాయవాద మిత్రులు .కళావేదిక బృందం అభినందనలు:నిర్వాహకులు జె. శ్రీనివాసాచారి కందుకూరి సుదర్శన్ ఏలె సత్యనారాయణ గాయకులు దాసరాజు రమణకుమార్ , మధుర గాయని శీలం జ్యోతి సాయికుమార్ యాదవ్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# మద్దాలభాను కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**నాగార్జునసాగర్ జూన్ 17 సామాజిక తెలంగాణ**

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దాల భాను తండ్రి మద్దాల విద్యాసాగర్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి బుధవారం పైలాన్ కాలనీలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విద్యాసాగర్ చిత్రపటానికి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మద్దాల భాను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. విద్యాసాగర్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి తమ పూర్తి మద్దతు అండదండలు ఉంటాయని 25వేల రూపాయలు నగదును అందజేసి భరోసా ఇచ్చారు. ఈ దుఃఖ సమయం నుండి ఆ కుటుంబం త్వరగా



కోలుకోవాలని విద్యాసాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి ,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ ప్రసాద్ రామకృష్ణ ,రాజు, జంగయ్య, సుమన్, రంగారెడ్డి, రామ్మోహన్ సైదులు, వెంకటేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# తీదేడు గ్రామానికి నూతన 20 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**దేవరకొండ జూన్ 17. సామాజిక తెలంగాణ**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపడా అందడం లేదని, గ్రామంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అదనంగా 20 వేల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతు...ప్రస్తుతం గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, వేసవి కాలంలో నీటి అవసరాలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా మరియు సరిపడా తాగునీరు అందించేందుకు అదనంగా 20 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి



తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు మర్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్ ,మెరిక శంకరయ్య,సందె దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో యువకుడు మృతి



**దేవరకొండ, జూన్ 17 సామాజిక తెలంగాణ**

నల్లగొండ జిల్లా చందంపేట మండలం పెద్దమూల గ్రామంలో ఓ యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది .గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ (26) మంగళవారం కూలి పనులు ముగించుకుని ఇంటికి వచ్చి బట్టలు ఆరేస్తుండగా, ఇంటి పైకప్పు నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తీగకు తాకి కరెంట్ సరఫరా అయింది. తెలియని అరుణ్ ఒక్కసారిగా షాక్‌కు గురై స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతడు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు, తల్లిదండ్రులతో జీవనం సాగిస్తున్నాడు. అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామస్థులు విద్యుత్ శాఖ, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నారు .

# పోషకాహారంతో పిల్లల్లో ఎదుగుదల

**- సర్పంచ్ శ్రీను నాయక్**



**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

సమీకృత పోషకాహారంతో పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని సర్పంచ్ శ్రీను నాయక్ అన్నారు. ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గ్రామంలో బుధవారం 'అమ్మ మాట.. అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల్లో గ్రహణ శక్తి, ప్రేరణ, ఆటల ద్వారా మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు దోహదపడుతాయని వివరించారు. మూడేళ్ల పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని అందిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వరి మోహన్, వార్డు సభ్యులు సరిత ధన్ రాజ్, అంగన్వాడి సూపర్వైజర్ అనిత, టీచర్లు అలివేలు, ఉపాధ్యాయురాలు సంతోష, పంచాయతీ కార్యదర్శి యాదగిరి మరియు, ఆయా వర్కర్ దర్జీ మరియు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ప్రజారోగ్యానికి పునాది

**- మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ప్రజల ఆరోగ్యానికి పారిశుధ్యం పునాది అని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు సాయి నగర్ కాలనీ, గుర్రం గుట్ట కాలనీలో పారిశుధ్య పరిస్థితి, పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు .

# శునకాల స్వైరవిహారం భయాందోళనలో జనం

**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలను గ్రామ సింహాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఓ వైపు వానరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కుక్కల స్వైరవిహారంతో అడుగుతీసి అడుగు పెట్టలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పిల్లలు, మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కుక్కలు గుంపులుగా ఏర్పడి వీధుల్లో తిరుగుతూ, జనాల్లో వణుకు పుట్టిస్తున్నాయి. కాగా మండలంలోని ఓ గ్రామంలో నాలుగు రోజుల కిందట పిచ్చి కుక్క స్వైర విహారం చేసి ఒకే రోజు ఐదుగురిని కరిచి గాయపర్చింది. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు కుక్కల బెడదను నివారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు .

# ఉన్నత చదువులకు విద్యార్థి కి నగదు అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**సామాజిక తెలంగాణ/నాంపల్లి:-**

నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థిని కామిశెట్టి దివ్యశ్రీ 2024-25 సంవత్సరంలో 12వ తరగతి లో జిల్లా టాపర్ గా నిలిచి ఉన్నత విద్యకు ప్రిపేర్ అవుతున్న దృష్ట్యా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నగదుగా 25 వేల రూపాయలు చెక్కును మండల కాంగ్రెస్ నాయకులచే బుధవారం రోజున అందించారు యుపిఎస్ కి ప్రిపేర్ అవుతున్న దివ్యశ్రీ కి ఎప్పుడు మండల కాంగ్రెస్ కమిటీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు దివ్యశ్రీ మాట్లాడుతూ నా ఆశయాలు సాధించుటకు కష్టపడతానని నాకు ప్రోత్సాహకరంగా వెన్నంటే ఉంటున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మండల కాంగ్రెస్ నాయకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి రాజు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి పట్టణ ఉప సర్పంచ్ పానుగంటి వెంకటయ్య గౌడ్, నాయకులు సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి నాంపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాటి అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.30 వేల ఆర్థిక సాయం



**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

శ్రీ పాటి అభయాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం ఆలయ కమిటీ అధ్యక్షులు నడిపెల్లి గోపాలరావు, జనగామ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామల,రమేష్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన దేవాలయ అభివృద్ధి కోసం రూ.30,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలం సంజీవ్ పటేల్, ఆరేళ్ల రవితేజ, పోలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు, దాతలు ముందుకు రావాలని వారు కోరారు.

# ఓటర్ల జాబితా సవరణపై 2కే రన్ కార్యక్రమం నిర్వహించిన

**-దోమ మండల ఎస్సై వసంత్ జాదవ్**




**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్17**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై దోమ మండల కేంద్రంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించిన దోమ మండల ఎస్ఐ వసంత్ జాదవ్. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ నర్సిములు, ఆయా శాఖల అధికారులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో మహేష్, మరలింగ, హర్భజన్, పవన్ డబల్ బెడ్ రూమ్ హౌస్ కైసర్ నగర్ సరిత మరియు వారి మిత్ర బృందం మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**దేవరకొండ,జూన్ 17 సామాజిక తెలంగాణ**

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన వసతులను పరిశీలించి, భోజనం నాణ్యత ఎలా ఉందని రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన విద్య

- శ్రీధర్ నాయక్



**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులెందుకు దండగ.. అంగన్వాడీ కేంద్రాలు ఉండగా' అనే నినాదంతో 'అమ్మమాట - అంగన్వాడీ' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ.. 3ఏళ్లు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు ఉచితంగా యూనిఫాంలు కూడా ఇస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, హంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు రాము



**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి.. అని అభ్యర్థిస్తే సాయం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు. ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రయాన్ బోర్డుకు చెందిన గుండ్లపల్లి పద్మ నర్సింహా కుమార్తె విజయ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లోని ప్రవైట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము బుధవారం బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెడిసిన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మంగళపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య అనారోగ్యానికి గురై బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము బాధితుడు చంద్రయ్యను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట శ్రీను నాయక్, నూతన గంటి భాస్కర్, వెంకటేష్, ప్రేమ్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడిలో కూతురిని చేర్పించిన సర్పంచ్



**ఆమనగల్లు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచేందుకు ఆమనగల్లు మండలం శెట్టిపల్లి సర్పంచ్ జంగమ్మ వెంకటయ్య దంపతులు తమ కుమార్తెను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చేర్పించారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత వసతులు ఉన్నాయని.. తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు పిలుపునిచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎంతో అభినందించారు.

## వేద పండితుడు రంగనాథ శర్మకు ఘన సన్మానం



**షాద్‌నగర్, జూన్ 17 సామాజిక తెలంగాణ**

షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రధాన అర్చకులు రంగనాథ శర్మ అలియాస్ వాసు అయ్యగారుకు వాసవి కన్యకాంబ కిట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.పుట్టినరోజు సందర్భంగా ఆయనకు, ఆయన సతీమణికి శాలువా కప్పి సన్మానించారు. "గత 20 సంవత్సరాలుగా అమ్మవారికి నిత్యం అర్చనాభిషేకాలు చేస్తూ ఆర్యవైశ్యుల మండలానికి ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న పండితుడు రంగనాథ శర్మ" అని సభ్యులు కొనియాడారు.ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సరాపు అనంతలక్ష్మి, కాల్వ భాగ్యలక్ష్మి, కుంచం జ్యోతి, గోదే శశికళ, పలబట్ల మేఘమాల, ఆకుల విజయలక్ష్మి, మల్లిపెద్ది మాధవి, ఉప్పల జమున, గుడుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యరగండ్లపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



**మర్రిగూడ, జూన్ 17 సామాజిక తెలంగాణ**

మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది.గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. "కలిసి చదువుదాం -- కలిసి ఎదుగుదాం" అనే లక్ష్యంతో చిన్నారులు అమ్మవారి పటానికి ముందు స్లేటుపై అక్షరాలు రాసి విద్యాబ్యాసం ప్రారంభించారు.నిర్వాహకులు మాట్లాడుతూ, "అక్షరాభ్యాసం వల్లే జీవితంలో వెలుగులు నింపుతాయి, జ్ఞానం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు సమాజంలో గౌరవం, అవకాశాలు కల్పిస్తుంది" అని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. "అక్షరాభ్యాసం మన హక్కు -మన బాధ్యత" అని చదువు అవసరాన్ని చాటిచెప్పారు.

## కరువు ఛాయలు రైతుల్లో ఆందోళన

-ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం భయం



**ఎలిగేడు, జూన్ 17 సామాజిక తెలంగాణ**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను గమనిస్తుంటే కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయి. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నైరుతి రుతుపవనాల గమనాన్ని మార్చేయడంతో వర్షపాతం తగ్గిపోతోంది.వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి వర్షాధార పంటలకు భారీ ముప్పు ఉందని నిపుణులు చెబుతున్నారు. రుతుపవనాలు బలహీనపడటంతో భూగర్భజలాలు అడుగంటే రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎలిగేడు మండలంలో వర్షాధార సాగుపై ఆధారపడిన రైతులు ఆందోళనలో ఉన్నారు. పెట్టుబడులు పెట్టి పంట వేసిన తర్వాత వర్షాలు పడకపోతే ఆర్థిక నష్టాలు తప్పవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. నీటి లభ్యతను బట్టి పంటలు వేసుకోవాలని సూచించారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**నంద్యాల, జూన్ 17 (సామాజిక తెలంగాణ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం నంద్యాల ఇండోర్ స్టేడియం ఆవరణలో యోగా సాధన జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. యోగా నిపుణుల సూచనల మేరకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, "యోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతిరోజూ యోగా తప్పనిసరి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు. యోగాంధ్ర--2026 విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

## చిలకా నగర్‌లో ట్రాఫిక్ జామ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



**ఉప్పల్/చిలకా నగర్, జూన్ 18 సామాజిక తెలంగాణ**

వేసవి సెలవులు ముగిసి స్కూలు, కాలేజీలు పునఃప్రారంభం కావడంతో రహదారులపై హడావిడి పెరిగింది. విద్యార్థులు విద్యాలయాలకు . చేరుకోవడానికి బయలుదేరిన సమయంలో చిలకా నగర్ చౌరస్తా వద్ద ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు .పడుతున్నారు. భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, స్కూలు--కాలేజీ బస్సులు రద్దీని మరింత పెంచుతున్నాయి. అత్యవసర సేవల వాహనం 108 కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉప్పల్ రింగ్ రోడ్డు మూసివేయడం, నో ఎంట్రీ సమయంలో భారీ వాహనాలు ఈ రహదారులను ఎంచుకోవడం ప్రధాన కారణాలుగా స్థానికులు పేర్కొంటున్నారు.ప్రజలు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఒక ట్రాఫిక్ పోలీస్ అధికారిని నియమించాలని కోరుతున్నారు.

# బిజినెస్

## మరోసారి లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

### -340 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలబాటలో నడుస్తున్నాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ ఇన్వెస్టర్లు లాభపడ్డారు. బుధవారం బీఎస్‌ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ రెండూ లాభాల్లోనూ ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 347.14 పాయింట్లు పెరిగి 77,155.62 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు పెరిగి 24,085.70 వద్ద ముగిశాయి. నిఫ్టీ మైక్రోక్యాప్ 250 షేర్లు 1.09 శాతం, నిఫ్టీ ఆటో షేర్లు 0.62 శాతం నష్టపోయాయి. అయితే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 2.11 శాతం లాభపడింది. ఉదయం నుంచి ట్రేడింగ్ లాభాలబాటలోనే నడిచింది. బీఎస్ఈ30 సూచీలో భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, టాటాస్టీల్, ఎటర్నల్, టైటాన్, ఇన్ఫోసిస్ లాభాలు పొందగా, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, ఏసియన్ పెయింట్స్, అల్ట్రా సిమెంట్, మారుతి షేర్లు నష్టపోయాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒక దశలో 18 శాతం లాభపడగా, చివరకు 16 శాతం లాభంతో ముగిసింది. అలాగే, టాటా మోటార్స్ ప్యాసింజర్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఒక దశలో 10 శాతం నష్టపోగా, చివరకు 8.10 నష్టంతో ముగిసింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి. ఈ రోజు బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అలాగే, ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 4329 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత రూపాయి 1.2 శాతం బలపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.52గా ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, హార్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం, చమురు ధరలు తగ్గడం మార్కెట్‌లో సానుకూల ఫలితాలకు కారణమైంది. అలాగే, వడ్డీ రేట్లపై అమెరికాకు చెందిన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈరోజు తీసుకోనున్న నిర్ణయంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## పసిడి ప్రియులకు ఊరట
# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు..

**హైదరాబాద్,**
గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న బంగారం ధరలు బుధవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ విలువలో మార్పుల కారణంగా దేశీయంగా పసిడి ధరల్లో కొంత మేర క్షీణత నమోదైంది. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంతో పాటు దేశవ్యాప్తంగా బుధవారం బంగారం మరియు వెండి ధరలు ఏ విధంగా ఉన్నాయో కింద చూద్దాం.

**బుధవారం బంగారం ధరలు (22 క్యారెట్లు 24 క్యారెట్లు)**

22 క్యారెట్ల బంగారం (ఆభరణాల బంగారం):
బుధవారం మార్కెట్‌లో 10 గ్రాముల (తులం) 22 క్యారెట్ల బంగారం ధరపై సుమారు రూ. 150 నుండి రూ. 200 వరకు తగ్గుదల కనిపించింది. దీంతో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో (హైదరాబాద్, విజయవాడ) 10 గ్రాముల ధర సుమారు రూ.



66,500 నుండి రూ. 67,000 మధ్య ట్రేడ్ అవుతోంది.

24 క్యారెట్ల బంగారం (ప్యూర్ గోల్డ్):
అదేవిధంగా, అత్యంత స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు రూ. 72,550 నుండి రూ. 73,100 మధ్య కొనసాగుతోంది.

**గమనిక:** పైన పేర్కొన్న ధరలు మార్కెట్ అంచనాల ప్రకారం ప్రాథమికంగా ఇవ్వబడినవి. స్థానిక జ్యువెలరీ దుకాణాల్లో వీటికి అదనంగా జీఎస్టీ మరియు మేకింగ్ ఛార్జీలు (తయారీ కూలి/తరుగు) వర్తిస్తాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఒకసారి స్థానిక ధరలను సరిచూసుకోవడం మంచిది.

**వెండి ధర కూడా డౌన్..**

బంగారంతో పాటే వెండి కూడా బుధవారం స్వల్పంగా కిందకు దిగివచ్చింది. దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధరపై సుమారు రూ. 300 నుండి రూ. 500 వరకు తగ్గుదల నమోదైంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర సుమారు రూ. 91,500 నుండి రూ. 92,500 మధ్య కొనసాగుతోంది.

# విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.

**అత్యంత చౌక ధరకే విమాన ప్రయాణం..**

**బేసిక్ ఫేర్ ఆప్షన్ వచ్చేసింది..**

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. సామాన్య, మధ్యతరగతి ప్రజల కోసం అత్యంత తక్కువ ధరకే విమాన టికెట్లను అందించనున్నట్లు తెలిపింది. దేశీయ విమానాల్లో ఈ ఆఫర్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బేసిక్ ఫర్ ఫ్యామిలీ ఆప్షన్ ప్రవేశపెట్టింది. అయితే ఆఫర్‌లో కాంప్లిమేటరీ భోజన సదుపాయం అందుబాటులో ఉండదు. కేవలం టీ, కాఫీ ఫండ్ పానీయాలు మాత్రమే అందిస్తారు. ఈ ఆఫర్ కింద కేవలం ఎకానమీ క్లాస్‌లో మాత్రమే ప్రయాణించడానికి వీలుంటుందని ఎయిరిండియా స్పష్టం చేసింది. ఇక దీంతో పాటు వేల్యూ, క్లాసిక్, ఫ్లైక్స్ టికెట్ల ఆప్షన్లను కూడా ప్రయాణికులు ఎంచుకోవచ్చని పేర్కొంది.
ఆ ప్లాన్లు కొనసాగింపు



క్లాసిక్, ఫ్లెక్స్, వేల్యూ ఆప్షన్లు ఎంచుకుంటే కాంప్లిమెంటరీ భోజనంతో పాటు ఇతర ప్రయోజనాలు అన్నీ ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని రూట్లలో ఇది అందుబాటులో ఉంటుంది. ప్రయాణికుల నుంచి వచ్చే స్పందన చూసిన తర్వాత ఛార్జీల కొనసాగింపు ఉండనుంది. అయితే ఈ చౌక ప్లాన్ ఎంపిక అనేది స్వచ్ఛంధంగా ఉంటుందని, ప్రయాణికులు తమ నిర్ణయం మేరకు ఆప్షన్ ఎంచుకోవచ్చని తెలిపింది. బేసిక్ ఫేర్ ఆప్షన్‌తో పాటు ప్రస్తుతం ఉన్న క్లాసిక్, ఫ్లైకస్, వాల్యూ ప్లాన్లు కొనసాగుతాయని ఎయిరిండియా చెప్పుకొచ్చింది.

ఫుడ్ బుక్ చేసుకోవచ్చు..
బేసిక్ ఫేర్ ఆప్షన్ కింద 15 కిలోల చెక్ ఇన్ బ్యాగేజీ, 7 కిలోల కేబిన్ బ్యాగేజీ అనుమతి ఉంటుందంది. అయితే ప్లాన్ ఎంచుకున్నవారు విడిగా ఫుడ్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణానికి 24 గంటల్లోపు బుకింగ్ చేసుకునే అవకాశం అందుబాటులో ఉంది. ఈ బేసిక్ ప్లాన్ కింద వెజ్, నాన్ వెజ్, జైన్, డయాబెటిక్ మీల్స్ అందుబాటులో ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. ఎంత చెల్లించాలనే విషయంలో కస్టమర్లకు పూర్తి అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ బేసిక్ ఫేర్ ఫ్యామిలీ ఆప్షన్ తీసుకొచ్చారు. ఇక ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించేవారిపై భారాన్ని తగ్గించేందుకు ఈ టికెట్లు ఉపయోగపడతాయని స్పష్టం చేసింది. సామాన్యులకు కూడా విమాన ప్రయాణానికి అందించడంలో ఈ ప్లాన్ ఉపయోగపడుతుందని ఎయిరిండియా తెలిపింది. ప్రయాణికులు ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోవాలని సూచించింది.

# స్పోర్ట్స్

## సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు. అయితే ఈ



మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు. ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.

## అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం



ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు. అఫ్గాన్-ఏ బౌలర్లలో ఫరిదూన్, అబ్దుల్లా అహ్మద్‌జై , ఫర్మనుల్లా రెండేసి వికెట్లు తీయగా.. జహీర్ ఖాన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం అఫ్గానిస్థాన్-ఏ 36.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. బహీర్ షా(52 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫైసల్(56 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 46) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో నిశాంత్ సింధు(4/31)తో పాటు యశ్ ఠాకూర్(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కంబోజ్, విప్రజ్ నిగమ్, సూర్యాన్ష్ షెడ్గే, అనుకుల్ రాయ్ తలో వికెట్ తీసారు. ఈ ముక్కోణపు సిరీస్‌లో 4 మ్యాచ్‌ల్లో 2 గెలిచిన భారత్ మెరుగైన రన్‌రేట్‌తో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీలంక-ఏ, అఫ్గానిస్థాన్-ఏ మధ్య జరిగే ఆఖరి మ్యాచ్ ఫలితంతో ఈ సిరీస్ ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలనుంది. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్-ఏ ఓడితే భారత్-ఏ, శ్రీలంక-ఏ ఫైనల్లో తలపడనున్నాయి. అఫ్గానిస్థాన్-ఏ గెలిస్తే.. మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లకు ఫైనల్ బెర్త్ దక్కనుంది. భారత్‌కు మెరుగైన రన్‌రేట్ ఉన్న నేపథ్యంలో ఫైనల్ బెర్త్ ఖరారు అయింది.

## అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరఫున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు. ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరఫున 200వ అప్పీయరెన్స్ ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్



ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరొస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది. మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు. అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్ స్పష్టం చేసింది.

## మా ఇంటి బంగారంలో

# సమంత పవర్‌ఫుల్ రోల్

టాలీవుడ్ నటి సమంప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం. సమంత పవర్‌ఫుల్ ప్రెజెన్స్, మా కథపై మేం పెట్టుకున్న నమ్మకం ఈ రోజు కమర్షియల్‌గా రిఫ్లెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ సమంతతో 'జబర్దస్త్', 'ఓ బేబీ' తర్వాత నాకు ఇది మూడో సినిమా. నాపై నమ్మకంతో తనే ఈ ప్రాజెక్ట్‌ను నా దగ్గరకు తీసుకువచ్చింది. జూన్ 19న థియేటర్లలో మీరు సమంతను పది రెట్లు ఎక్కువ పవర్‌ఫుల్‌గా చూస్తారు. ఇది నా ప్రామిస్ అంటూ చెప్పుకొచ్చింది. 2023లో వచ్చిన 'ఖుషి' చిత్రం తర్వాత సమంత పూర్తిస్థాయిలో వెండితెరపై కనిపించనున్న చిత్రమిదే. 2024లో వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లో మెరిసిన ఆమె, 2025లో తన సొంత నిర్మాణంలో వచ్చిన 'శుభం' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. మళ్లీ మూడేళ్ల తర్వాత థియేటర్లలో ఆమె నటిస్తున్న లీడ్ రోల్ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇదిలావుంటే సమంత ప్రస్తుతం గర్భవతి అన్న వార్త ఇప్పుడు అభిమానుల్లో ఆనందం నింపుతోంది. అయితే దీనిపై అటువైపు నుంచి స్పష్టత రావాల్సి ఉంది.






హాట్ పోజులతో ప్రగ్యా జైస్వాల్ పరువాలు..

# ఆల్ఫా ట్రైలర్ విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొర్రెలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





# లాయర్ పాత్రలో కీర్తి సురేశ్

### జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి



ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీస్థాయిలో రూపొందనుందని, ఇప్పటివరకు చేయని జోనర్‌లో ఆమె కనిపించనున్నారని టాక్. అటు కీర్తి, రాజ్‌కుమార్ రావ్ జంటగా నటించిన 'రఫ్తార్' చిత్రం కూడా విడుదల కానుంది.

## పెద్ది నుంచి చికిరి చికిరి ఫుల్ సాంగ్ విడుదల




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'పెద్ది' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'చికిరి చికిరి' అనే పాటకి సంబంధించిన ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్, మాస్ కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచాయి. చరణ్ రగ్డ్ లుక్‌లో, ఊర మాస్ స్టెప్పులతో ఇరగదీయగా, జాన్వీ కపూర్ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com